


సీరియల్ కథ

# వసంతం వచ్చింది!!

* రచన : "శ్రీ కేశ్" *

(గతసంచిక తరువాయి)

కోపం వచ్చినా సౌమ్యంగా 'ఎవరండి కుక్క ...మీరా, లేక నేనా? అయినా ఇక్కడ విశ్వాసం లేక ఏం కొంపలు మునిగిపోవడం లేదు. అనవసరంగా మాటలు పోనిస్తున్నారు. ఏదో చదువుకున్న వారని గౌరవం ఇస్తే రెచ్చిపోతున్నారు. మనిషిని మనిషిగా చూడండి. కళ్ళ పొరలను తొలగించుకోండి!' అని అంటూ వెళ్ళాడు వసంత్.

'ఒరేయ్, నీకెంత పొగరురా! మాటకు మాట జవాబిస్తావా? నీ అంతు చూస్తాను నన్ను... నన్ను....పల్లవి ముందు కించ పరుస్తావా, నాకు ఎదురు చెప్తావా? నిన్ను ఎప్పుడైనా చూసుకుంటాను అపుడు చెప్తాను నా తడాఖా!' అని లోలోన అనుకొని కొంచెం దూరంలో ఉన్న బండపై కూర్చుని 'పల్లవి నాతో ఎందుకు అంత పౌరుషంగా మాట్లాడుతుంది. హీనంగా చూస్తుందెందుకు? ఆ కుక్కకు సపోర్టు చేస్తుంది. వాడు నా కన్నా అందగాడని, విద్యావంతుడని ప్రేమిస్తుందా? నో.... నేను ఒప్పుకోను....ఆఁ ఒకవేళ వాడ్ని ప్రేమిస్తే....అబ్బా....వాడి పని పట్టాలి. అదును చూసి అధఃపాతాళానికి అణగ త్రొక్కాలి - అని అనుకొంటూ ఆలోచిస్తున్నాడు సుందర్,

'డాడీ అలావెళ్ళి ఆ లోయను చూద్దాం పద.'

'సరేనమ్మా వసంత్. రఘు, సుందర్ అలా వెళ్దాం పద' అంటూ రావు, పల్లవి లేచారు. వారితో అందరూ కదిలారు.

ఒక లోయచెంతకు వెళ్ళి నిల్చున్నారు, అందరు ఆ లోయ ప్రవాహాన్ని వర్ణిస్తూ ఆనందిస్తూ ఉన్నారు. కాని పల్లవికి ఆలోయ అంచునగల ఒక అందమైన పుష్పం కనబడగా ఆ పువ్వును కోయుటకు వెళ్ళినది. వసంత్ చూపులు ఆమెను అనుకరిస్తున్నాయి. కాని మిగతావారు ఇష్టాగోష్టిలో పాల్గొంటున్నారు. అలా పల్లవి వెళ్ళి మెల్లగా పువ్వును కోసుకొని వెనుతిరిగి వచ్చే సమయంలో అపుడే ఒక రంధ్రంలోకెళ్ళి వెళ్ళిన పామునుచూసి కెవ్వున అరుస్తూ జారి ఆ లోయలో పడింది. ఆమె అరుపుకు అందరు ఉలిక్కిపడ్డారు, వారు అక్కడికొచ్చి సంగతి తెలుసుకొనేలోపునే వసంత్ దుమికి పల్లవిని ఒడుపుగా పట్టుకొని ఒడ్డుకుచేర్చి

ప్రథమచికిత్స చేస్తున్నాడు. రఘు, రావు గాభరాతో వెళ్ళి ఆమెదిక్కు చూస్తున్నారు. రఘు వెంటనే ఆమె పల్స్ చూసి సంతోషంతో 'ఏమి ప్రమాదంలేదు. కాని వసంత్ ధైర్యంచేసి ఉదుకోకుంటే ఈపాటికి మన పల్లవి ఉండేది కాదు' అని అన్నాడు రఘు.

ప్రమాదం తప్పిందనే సంతోషంతో రావు వసంత్ చెంతకెళ్ళి 'బాబు దేవుడిలా మమ్మలను కలిసావు. దైవంలా అమ్మాయిని ఆదుకున్నావు. నీఋణం ఎలా తీర్చను బాబు. ఎంతో ఋణపడి ఉన్నాను. తల్లిలేని బిడ్డను అల్లారు ముద్దుగా పెంచాను. ఎన్నడు ఏకష్టం రాలేదు. ఈనాడు దీనికి ఏమైన అయితే .. అమ్మో, తలచుకుంటేనే ఒళ్ళు జలదరిస్తుంది. ఆదేవుడు నీకు శుభం చేకూర్చుతాడు బాబు' మూగిపోయిన గొంతుతో అన్నాడు రావు.

అతనిమాటలకు నవ్వుతూ 'నాదేం ఉందండి. అంతా భగవత్కృపే' అని అంటున్న సందర్భములోనే పల్లవి కళ్ళుతెరిచి తన తల వసంత్ అంకంపై యుండుట చూసి, తను తడచిన గుడ్డలతో ఉండుట చూసుకుని సిగ్గుపడి లేచి గబగబవెళ్ళి టవల్‌తో వెంట్రుకలు తుడుస్తూ జరిగింది తలచుకొని కృతజ్ఞత, ప్రేమ నిండినకళ్ళతో 'థాంక్స్' తెలిపింది వసంత్‌కు.


అపుడే ఆమె గుండెలో ఒక గోపురం వెలిసింది. దేవుడు దానియందు వెలిసాడు .. రఘు, రావుల హృదయాల్లో వసంత్‌పై పూజ్యభావం ఏర్పడ్డది. సుందర్ హృదయంలో కసి రేగి అది పెగలై అతనిమదిలో మెదిలింది.

* * *

'వసంత్ నేను జాబ్‌కొరకు ప్రయత్నించాను. ఆకర్నాటకలో మా ఫ్రేండ్ రాజేంద్ర ఉన్నాడు. వానికి హైద్రాబాద్‌లో, ఇక్కడ, ఇంకా కొన్ని కంపెనీలు, బ్రాంచీలున్నాయి. వాడు ప్రస్తుతం ఢిల్లీ వెళ్ళాడు. ఇంకా మూడు నాలుగురోజుల్లో రాగలడు. తరువాత వాన్ని అడిగి అన్ని విషయాలు చెపుతాను. డోన్ట్ బాదర్ అబౌట్ యువర్ జాబ్. 'ఒ. కే. క్లబ్‌లో పనుంది. అమ్మాయి వస్తుంది వెళ్లొస్తా' అంటూ వెళ్ళాడు రావు.

వసంత్ పేపరుచూస్తూ అలాగే కూర్చున్నాడు. కొంత సేపైనతరువాత చిరునవ్వుతో పల్లవి వచ్చి డ్రస్ మార్చుకుంటానని వెళ్ళింది.


ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజీ డీప్‌వెల్



- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతిప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుండి అయినా సరే మా మోనోబ్లాకు, జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

——— వివరములకు ———

Grams : "NAIDUBROS" Phone Office : 24997 Works : 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalaym Road, (P.B. No. 1053) COIMBATORE-641 002.

SALES BRANCHES :–

112, Zeera, Secunderabad - 3.

13/85, Jayachamarajendra Road, Bangalore - 2.

10, Municipal Market Building, Kokkalai, Trichur - 1.

'సారీ ఫర్ ది డిలే' అంటూ వచ్చింది. మేడపైనుండి పల్లవి ఆకుపచ్చని చీరలో, మ్యాచైన జాకెట్‌తో చిన్న నెక్లెస్‌తో జడవేసుకొని నుదుటన తిలకంతో చేతికి గాజులతో పెళ్లికూతురులా వచ్చిన పల్లవినిచూసి 'బాల పల్లవి' అని అనుకొని తదేకంగాచూస్తు మైమరచిపోయాడు వసంత్.

'వసంత్‌గారు' అంటూ పలకరించి, అతనిచేయిని అందుకున్నది. ఉలిక్కిపడి 'ఏంటండీ' అని అన్నాడు తన పరధ్యానానికి తానే సిగ్గుపడుతూ.

'సారీ ఇవ్వాళ్ళ మీ లెస్సన్స్ వద్దు. అయినా ఇంకో రెండు, మూడురోజుల్లో పోతున్నారటగా మీతో చాలా మాట్లాడాలి. ఆలా దేవాలయానికి వెళ్లాం పదండి' అంటూ లేపింది వసంత్‌ను.

మంత్రముగ్ధునిలాలేచి అనుసరించాడు వసంత్. వారు వెళ్ళి దేవునికి కొబ్బరికాయ కొట్టి ప్రక్కనే ఉన్న బీచ్‌కి వెళ్ళి కొబ్బరిముక్కతీసి అతనిచేయికి అందిస్తూ తాకాలని అతని చేయిని తాకింది పల్లవి. ఆస్పర్శకు పులకరించి 'అలాగే ఆమెచేయిని అందుకొని ఆమె ఒడిలో పడుకొని, పేగులు సవరిస్తు. ఆమెసమక్షంలో ఎల్లకాలం ఉండాలని ఉంది. నేను నిరుపేదను, అయిన నిన్ను నిండుమనసుతో ప్రేమిస్తున్నాను. మన జీవితం పండువెన్నెల కావాలి అని ఆశ'' అని అనుకున్నాడు. కాని ఏదో మూగబాధ. ఏదో అజ్ఞాతహస్తం అతన్ని కదలనీయడం లేదు, మాట్లాడనీయడం లేదు.

'అబ్బే. ఏమి చూపు. ఆచూపులో వలి అతని కౌగిలిలో బతకాలని తలుస్తూ, నేను నీదాననుకో, నన్ను అందుకో నేను నిన్నువిడిచి ఒక్కనిమిషం కాదు, అర నిమిషం కాదు, కాదు, ఒక్కక్షణం ఉండలేదు. అరక్షణం ఆపలే విడిగా ఉండలేను. నీ కౌగిలిలో బంధించు. నా బ్రతుకు పండించు' అని అందాం అని ఉంది. కాని వసంత్ మాదిరిగానే అనలేకపోతుంది.

'గరమ్ చెనా' అనే పిలుపుతో తేరుకొని వారి తలపులకు సిగ్గుపడుతూ ఎవరికివారే తలలువంచుకొని నేలలో గీతలు గీస్తూ వున్నారు.

తనమనసులో ఉన్నది ఎలా చెప్పాలి అని ఆలోచిస్తుంది పల్లవి. ఈమె ఏమో చెపుతానంది....ఏమిటి....ఈ వింత అనుభూతి అని తలపోస్తున్నాడు వసంత్.

చివరకు పల్లవి ధైర్యంచేసి 'వసంత్ ఐ లవ్‌యూ' అని అన్నది. వసంత్ తొందరగా 'సేమ్‌టుయు' అని నాలుక కరుచుకొని 'సారీ' అన్నాడు.

'ఎందుకు' అని అన్నది చిలిపిగా పల్లవి. అతని మనసు కూడ తెలిసిందనే సంతోషంతో....

'తొందరపడ్డందుకు' అని సమాధానం ఇచ్చాడు వసంత్ నేలచూపులు చూస్తూ.

'ఏం తొందర పడ్డారు.'

'ఏదో తొందరలో అన్నాను, అసలు ఏదో ఆలోచిస్తూ.'

'ఆపండి. దానిలో తొందరేముంది. మీమనసులో ఉంది చెప్పారు. నేను నామదిలోనున్న విషయం చెప్పాను. ఇద్దరి మనసులు కలిసాయి, ఇంకేంటి.'

'పల్లవిగారు, మన మనసులు కలియగానే సరిపోదు. ఆస్తి, అంతస్తు సరిపోవాలి. ఇందుకు పెద్దలు ఒప్పుకోవాలి.'

'మీరు మీమనసు వెళ్ళడిచేసారు. నేను మీకు ఇష్టమే కదా. సరే ఇక ఆపండి. మా నాన్నగారికికూడా ఇష్టమే. మా అత్తమ్మకూడా ఒప్పుకుంది. ఆ భగవంతుడు దీవిస్తాడు. నేను ఆడదాన్ని....నేనుగా అడిగాను అని మీకు అలుసా. నాకు కొంతవరకు సిగ్గు బిడియం ఉన్నా, ఈ వాతావరణంలో పెరగడంద్వారా మనసులోనిమాట నిక్కచ్చికంగాచెప్పే మన స్తత్వం అలవడింది. ఇంతవరకు నేను మీతో ఈవిషయం చెప్పలేదంటే మీమీదఉండే గౌరవం, ప్రేమ మాత్రమే అంతేకాక పెళ్ళి ప్రస్తావనలో ఆడదానికి సిగ్గు సహజం కాని మీరు తొందరలో వెళ్ళిపోతున్నారు. అపుడు నేను ఎన్ని అనుకున్నా లాభంలేదు. అందుకే నేను తొందరగా విషయం వెల్లడించాను. నన్ను అర్థం చేసుకొండి. నా అభ్యర్థనను మన్నించి, స్వీకరించండి.' అంటూ అతని పాదాలపై తన చేతులనుంచింది పల్లవి.

ఆమెను లేవనెత్తుతూ 'అందరు ఒప్పుకోవచ్చు. కాని మీరు నాలో ఏమి చూసి ప్రేమించారు? మూడునాళ్ళ పరిచయంతో మూడు కాలాలు ఉండేటట్లు ముడి పెట్టుకోరాదూ? ఆలోచించండి.'

'ఆలోచించే ఈ నిర్ణయానికొచ్చాను. అయినా మీది మూడునాళ్ళ పరిచయం ఏలా అవుతుంది? మా నాన్నకు మీ వారు ఎన్నటినుండో తెలుసు. వారు ఒప్పుకొన్నారు. ఇక మీ ప్రవర్తనను నేను మొదటినుండీ గమనించాను. ఆనాడు మొదటి ప్రయాణంలోనే నన్ను ఆకట్టుకొన్నారు. ఒంటరిగా ప్రయాణం చేసినా....అందులో ప్రక్కన పడుచు పిల్లా....అందమయినది....ఒంటరి ప్రదేశం చీకటి సమయంలోనైన మీ విగ్రహం చెడలేదు. అదే మా సుందర్ అయితే....మా అత్తమ్మకూడ మిమ్ములని మెచ్చుకుంది. అంతేకాక, మొన్న మీరు రక్షించిందే ఈ ప్రాణం....ఈ ప్రాణి మీకే అంకితం. దీనిపై మీకే సర్వాధికారాలు ఉన్నవి....నా ప్రాణాన్ని రక్షించిననాడే మిమ్ము పూర్తిగా వలచాను. ఒకవేళ మీరు నిరాకరిస్తే మీ పేరుపైనే ఈ ప్రాణి నిలిచిపోతుంది. ఏనాడో మీకు నా మనస్సుతో లగ్నమయింది. ఇక ఈ ప్రపంచానికి తెలియచేయడానికే ఈ పెళ్ళి....మిమ్ములను ప్రతిష్టించుకున్న ఈ హృదయం వేరే వారితో ఒప్పుకోదు. మీరు నిరాకరించితే మీకొరకు నిరీక్షించుతుంది...చస్తుంది....' అంటూ ఏడుస్తూ అతని చేతుల్లో తన మోమును కప్పుకుంది.

ఏమో యింకా అడుగబోయాడు. కాని ఇక ఆపి 'ఛీ-ఛీ....ఏమిటా కన్నీరు? ఇప్పుడే గొప్పగా మాట్లాడి....అప్పుడే అంత బేలతనమా?....నీ మాటనే సరి....లే నవ్వు....నీవు నవ్వకుంటే నేను ఏడుస్తా!' అంటూ లాలనతో ఆమె చుబుకాన్ని ఎత్తాడు వసంత్.

అతని అంగీకృతి పొందినందుకు సంతోషంతో పెన వేసుక పోయింది పల్లవి ...

అలాగే కొంత తడవు అతని ఒడిలో వొదిగి, చివరకు లేచి కుంకుమపొట్లం తీసి, అతని నుదుటకు కుంకుమ రాసి తన వ్రేలి ఉంగరాన్ని అతని వ్రేలికి తొడిగింది.

'ఒకవేళ నిన్ను మోసం చేస్తే ...' అంటూ అతను తన నుదురును ఆమె నుదురుకు రాశాడు. అతని నుదురు బొట్టు ఆమె నుదుటికి అంటింది.

అది చూసుకొని 'చూశారా....మీరు నన్ను ఏ నాటికి మోసం చేయలేరని ఇదే సాక్ష్యం!' అంటూ అతని చేతులను తన ఒడిలో దాచుకుంది పల్లవి,

'ఒకవేళ నీవే అనుమాన పడితే ...' అంటూ మళ్ళీ ప్రశ్నించాడు వసంత్.

[సశేషం]

